క్లుప్తంగా

నియామకం



గణేశ్‌గౌడ్, నాగార్జున హిల్స్ అధ్యక్షుడు

మీర్‌పేట: నాగార్జున హిల్స్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం నిర్వహించిన కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షుడిగా కర్నాటి గణేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎం.నవీన్‌కుమార్, కోశాధికారిగా రామారావుతో పాటు 15 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గణేశ్ మాట్లాడుతూ.. కాలనీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



ఆలయ ప్రతినిధులకు చెక్కు అందజేస్తున్న కార్పొరేటర్

మీర్‌పేట: కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలోని పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి మీర్‌పేట కార్పొరేషన్ 36వ డివిజన్ కార్పొరేటర్ ఎడ్ల మల్లేశ్ ముదిరాజ్ ఆదివారం తన కార్యాలయంలో రూ.76వేల విరాళాన్ని ఆలయ ప్రతినిధులకు అందజేశారు. ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా మల్లేశ్ అన్నారు. కార్యక్రమంలో సన్నీళ్ల వెంకటేశ్, ఢిల్లీ వెంకటేశ్, సత్యనారాయణ, నరేందర్, గణేశ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆలయ బ్రహ్మోత్సవాలు



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

పహాడీషరీఫ్: మామిడిపల్లిలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ ప్రధాన అర్చకుడు యు.సుధీర్‌కుమార్ పర్యవేక్షణలో ఆదివారం ఉదయం బాలభోగం, హవనం, బలిహరణం, విష్ణుసహస్ర పారాయణం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సవాలను తిలకించారు. గ్రామానికి చెందిన ఎడ్ల కృష్ణారెడ్డి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈఓ తగిన చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చైర్మన్ భారతి, శ్రీనివాస్

మొయినాబాద్‌రూరల్: ప్రతి నిత్యం యోగ సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అజీజ్‌నగర్ యోగా సెంటర్ చైర్మన్ భారతి, డైరెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం అజీజ్‌నగర్ యోగా సెంటర్ ఆధ్వర్యంలో యోగాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బుద్ధుడి విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా తీసుకునే ఆహార పదార్థాలు మందులతో పండిస్తున్నారని, దీంతో శరీరంలో అనేక రోగాలు తయారవుతున్నాయని తెలిపారు. ఇష్టం వచ్చినట్లు ఏది పడితే అది తినడంతో ఆరోగ్యం చెడిపోతుందని, పోషకాహారంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

దళితులకు ఇళ్లు మంజూరు చేయాలి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్

తలకొండపల్లి: ఇండ్లు లేని దళితులకు స్థలం ఇచ్చి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కేవీపీఎస్ (కుల వివక్ష పోరాట సమితి సంఘం) జిల్లా కార్యదర్శి ప్రకాష్ కరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఏర్పడి 26 సంవత్సరాలు అయిన సందర్భంగా మండల పరిధి లింగరావుపల్లిలో ఆదివారం సంఘం నాయకులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ.. దళితుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశామని పేర్కొన్నారు. అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్, కొత్త రేషన్ కార్డులు, 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నయ్య, మాజీ సర్పంచ్ ఎల్లమ్మ ఉన్నారు.

కొనసాగుతున్న శరన్నవరాత్రోత్సవాలు

- వివిధ రూపాల్లో అమ్మవారి దర్శనం
- ప్రత్యేక పూజలందుకుంటున్న దుర్గమ్మ
- మహిళల సామూహిక కుంకుమార్చనలు
- ఆలయాల్లో భక్తుల కిటకిట



కందుకూరులో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

మహేశ్వరం: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగోరోజున అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమివ్వగా.. భక్తులు అమ్మవారికి, పరమశివుడికి ప్రత్యేక పూజలు చేశారు. సుప్రభాత సేవ, అభిషేకం, సహస్రనామార్చన, అన్నపూర్ణాదేవి హోమం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, అన్నపూర్ణాదేవి సహస్రనామ కుంకుమార్చన, మహామంగళ హారతి, భజన కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది తగు చర్యలు తీసుకున్నారు. ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్, మోదిని నాగవేణి-ప్రభులింగం దంపతులు ఆలయంలో అన్నపూర్ణాదేవి హోమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

కందుకూరులో..

కందుకూరు: మండల పరిధిలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద దుర్గాదేవికి ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. భక్తులు అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. దీంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

లలితా త్రిపురసుందరిదేవిగా..

తుక్కుగూడ: విజయదశమి సందర్భంగా మున్సిపాలిటీ రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు కొనసాగుతున్నాయి. నాలుగోరోజు ఆదివారం అమ్మవారు శ్రీ లలితాత్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో మహాయజ్ఞం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, ఈఓ మోహన్‌రావు, అర్చకులు, సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



తుక్కుగూడ: లలితాత్రిపురసుందరిగా అమ్మవారు



మహేశ్వరం: శివగంగ ఆలయంలో హోమం

కాటికాపరుల సంఘం మండల కమిటీ ఎన్నిక



నూతన కమిటీని అభినందిస్తున్న సంఘం నాయకులు

కందుకూరు: తెలంగాణ మాల బ్యాగరి కాటికాపరుల శ్మశానవాటికల సంక్షేమ సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఆ కమిటీని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె సత్తయ్య, జిల్లా అధ్యక్షుడు మల్లేశ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడిగా తిరగమల్ల నర్సింహ, ఉపాధ్యక్షుడిగా వేముల మహేశ్, ప్రధాన కార్యదర్శిగా చెన్నయ్య, కోశాధికారులుగా శేఖర్, వర్రీ ప్రశాంత్, గౌరవ అధ్యక్షుడిగా లక్ష్మయ్య, పులి రాములు, కార్యదర్శులుగా పులి కరుణాకర్, సుధాకర్, చెన్నయ్య, దానయ్య, టి.వీరయ్య, సహాయ కార్యదర్శులుగా మండల రాజు, పరశురామ్, గాదె మహేందర్, గూడూరు రాములు, పరశురామ్, సభ్యులుగా చెన్నయ్య, మల్లేశ్, శ్రీకాంత్, ప్రశాంత్, రాజులను ఎన్నుకున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు



తైక్వాండోలో సాధించిన పతకాలతో చిన్నారులు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగర్ గార్డెనియా గ్రోవ్ విల్లాస్, రాంకీ డిస్కవరీ సిటీకి చెందిన విద్యార్థులు తైక్వాండోలో బంగారం, వెండి, కాంస్య పతకాలను సాధించినట్లు మాస్టర్ విజయ్‌సోమ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 5 నుంచి 6వ తేదీ వరకు జిల్లాలోని మోకిలలో ఇంటర్నేషనల్ స్కూల్ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ (ఐఎస్ఎస్ఓ) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలను నిర్వహించారన్నారు. ఈ పోటీల్లో కియోరుకి అండర్-14లో 35-38 కేజీల విభాగంలో బొజ్జ హవిష్ బంగారు పతకం, 38-41 కేజీల విభాగంలో బొజ్జ ధ్రువ కాంస్య పతకం, జంటపూమ్సే అండర్-14 విభాగంలో ధ్రువ, ధృతి బంగారు పతకాలు, హవిష్, ఆదితి వెండి పతకాలు, వ్యక్తిగత పూమ్సే అండర్-14 విభాగంలో ధ్రువ బంగారు పతకం, హవి కాంస్య పతకాలను సాధించారన్నారు. ఆదివారం పోటీలు ముగియడంతో నిర్వాహకులు చిన్నారులకు పతకాలు అందజేశారు. రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను కనబరిచి అనేక పతకాలను సాధించిన చిన్నారులను వారి తల్లిదండ్రులు బొజ్జ సుదీప్తి విక్రమ్‌రెడ్డితో పాటు విల్లావాసులు అభినందనలు తెలియజేశారు.

డ్రైవర్స్ అసోసియేషన్ ఏర్పాటు

కడ్తాల్: సీఐటీయూ ఆమనగల్లు ఏరియా కన్వీనర్ పెంటయ్య ఆధ్వర్యంలో ఆదివారం సీఐటీయూ కడ్తాల్ అనుబంధ డ్రైవర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా మల్లేశ్, ప్రధాన కార్యదర్శిగా బండపాండు, కోశాధికారిగా శ్రీను, ఉపాధ్యక్షులుగా మూడ శ్రీశైలం, నర్సింహ, సహాయ కార్యదర్శిగా రాఘవేందర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాశ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మాడ్గుల: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పాల శీతలీకరణ కేంద్రం అభివృద్ధికి చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి కోరిక మేరకు ఆదివారం రూ.30 లక్షల ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతం పాల శీతలీకరణ కేంద్రం సామర్థ్యం 8 వేల లీటర్లు ఉందని చెప్పారు. మరో 10వేల లీటర్ల సామర్థ్యం పెంచేందుకు నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

తలకొండపల్లి: ముదిరాజ్ తలకొండపల్లి గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షుడు బోళ్ల యాద య్య, తాలూకా కార్యదర్శి అనిల్, సీనియర్ నాయకులు పాండు ప్రసాద్, రొయ్యల యాదయ్యల సమక్షంలో కమిటీని ఏకగ్రీవం చేశారు. సంఘం అధ్యక్షుడిగా బోళ్ల బాలయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీరాములు, కాటికి రాములు, కోశాధికారిగా నూకం కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్, కార్యదర్శిగా సురేష్, మరో 15 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

మంత్రి పర్యటనను జయప్రదం చేయండి

పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్: రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగా తొలుత మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో కడ్తాల్ మండల కేంద్రంలో నూతన తహసీల్దార్ కార్యాలయ భవనం ప్రారంభించనున్నారని వెల్లడించారు. అదే విధంగా గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లు, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని వివరించారు. పార్టీ శ్రేణులు మంత్రి పర్యటనలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, నాయకులు భాస్కర్‌రెడ్డి, చందోజీ, జహంగీర్‌అలీ, జహంగీర్ బాబా, మల్లేశ్‌గౌడ్, రాంచందర్, లక్ష్మయ్య, షాబుద్దీన్, రమేశ్, రాజేశ్, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

లయన్స్‌క్లబ్ సేవలు విస్తరించాలి

లయన్ రీజియన్ చైర్మన్ శ్రీను



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ శ్రీను

ఆమనగల్లు: సమాజ సేవలో లయన్స్‌క్లబ్‌లు ఆదర్శంగా నిలిచాయని, రానున్న రోజుల్లో సేవలను మరింత విస్తృతం చేయాలని లయన్ రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను అన్నారు. కల్వకుర్తి పట్టణం లయన్స్‌భవన్‌లో ఆదివారం క్లబ్ రీజియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రీజియన్ పరిధి 11 లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను ఆయా అధ్యక్షులు వివరించారు. అనంతరం రీజియన్ చైర్మన్ మాట్లాడుతూ.. క్లబ్‌లు సభ్యుల సంఖ్యను పెంచాలని చెప్పారు. ప్రస్తుతం వీల్స్ ఆన్ మీల్స్ ద్వారా నిరుపేదల ఆకలి తీరుస్తున్నామని తెలిపారు. చేస్తున్న కార్యక్రమాలతో పలువురి ప్రశంసలు అందుకున్నామని, రాబోయే రోజుల్లో లయన్స్ సేవలు మరింత విస్తృతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, ఆమనగల్లు అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, కార్యదర్శి మహేశ్, కోశాధికారి నర్సింహ, పీఆర్ఓ పాషా, జిల్లా చైర్మన్ రమేశ్, జిల్లా కోఆర్డినేటర్ కసిరెడ్డి రాంరెడ్డి, సభ్యులు బండెల రామచంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో అందరికీ డిజిటల్ కార్డులు

మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

తుక్కుగూడ: రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్‌లో అందించే ఏ సంక్షేమ పథకమైనా వన్ స్టేట్-వన్ కార్డు ద్వారా అందించడానికి సన్నాహాలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ పేర్కొన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ కార్డులను అందించడానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో 238 గ్రామాలకు ఎంపిక చేసి ఇంటింటా డిజిటల్ సర్వే నిర్వహిస్తుందన్నారు. మన నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం పెద్దమ్మ తండాను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టామన్నారు. ఈ గ్రామంలో ఇంటింటా డిజిటల్ సర్వే సోమవారంతో ముగియనుందన్నారు. తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసి రేషన్, ఆరోగ్య సేవలు, రైతుబంధు, పింఛన్లు, తదితర సంక్షేమ పథకాలను అందజేస్తాం దన్నారు. ఈ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కేఎల్ఆర్ కోరారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

పార్టీ రాష్ట్ర నాయకుడు అందెల



రావిర్యాలలో సభ్యత్వ నమోదు ప్రారంభిస్తున్న శ్రీరాములు

తుక్కుగూడ: బీజేపీతోనే దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రధాన మోదీ నేతృత్వంలో సుస్థిరమైన పాలన కొనసాగుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. ఆదివారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధి రావిర్యాల 402,403 బూత్‌లలో పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలే పార్టీకి బలమన్నారు. అత్యధిక సభ్యత్వాలు నమోదుచేయించి, మహేశ్వరం నియోజకవర్గం జిల్లాలో ప్రథమ స్థానంలో ఉండేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు లక్ష్మణ్, కౌన్సిలర్ శివకుమార్, నాయకులు కృష్ణగౌడ్, బూత్ అధ్యక్షులు లింగం రాజ్‌కుమార్, ఉప్పునూతల యాదగిరి, గున్నాల శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు



మీర్‌పేట: జర్మనీలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు, యువతులు

మీర్‌పేట: తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ జర్మనీ 11వ బతుకమ్మ వేడుకలను ఆదివారం బెర్లిన్‌లోని శ్రీ గణేశ్ ఆలయంలో ఘనంగా నిర్వహించినట్లు ఉన్నత విద్యనభ్యసించేందుకు జిల్లెలగూడ నుంచి జర్మనీ వెళ్లిన అవినాశ్‌రాజ్, అమూల్య తెలిపారు. వేడుకలను బెర్లిన్‌లోని భారత రాయబార కార్యాలయం నుంచి మంత్రి డా.మన్‌దీప్‌సింగ్ తులి కుటుంబసభ్యులతో కలిసి ప్రారంభించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బతుకమ్మ ఆడినట్లు వారు పేర్కొన్నారు. తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు డా.రఘు చలిగంటి, రామ్ బోయినపల్లి, శరత్‌రెడ్డి, నాంపల్లి బాలరాజ్ అందె, నటేశ్‌గౌడ్ చెట్టి, యోగానంద్ నాంపల్లి పాల్గొన్నారు.

ఆస్ట్రేలియాలో..

బడంగ్‌పేట్: సౌత్ ఆస్ట్రేలియాలోని ఎడ్‌లైడ్ తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. తీరొక్క పూలతో రంగు రంగుల బతుకమ్మలు పేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ తెలంగాణ బతుకమ్మ పండుగ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. ఈ బతుకమ్మ సంబురాల్లో అక్కడి స్థానిక డిప్యూటీ లీడర్ ఆఫ్ అపోజిషన్ ఎమ్మెల్సీ గౌరవనీయురాలు జింగ్‌లీ పాల్గొన్నారు. తెలంగాణ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు. కార్యక్రమంలో ఎడిలైడ్ తెలంగాణ అసోసియేషన్ సభ్యులతో పాటు జూలూరి శ్రీజా సాకేత్, కె.స్వేతశ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వీబీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ జ్యోతిక్లబ్ వేదికగా వీబీజీ ఫౌండేషన్ వనిత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబురాలకు ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ రాజు.. ఆమెను ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు.



ఆస్ట్రేలియాలో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న తెలంగాణ ఆడపడుచులు



హుడాకాంప్లెక్స్: మహిళలకు బహుమతులు అందజేస్తున్న చైర్‌పర్సన్ సుజాత తదితరులు

బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం

కడ్తాల్: మండల పరిధి కానుగుబావితండాలో బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి.. బొడ్రాయికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, మాజీ ఉప సర్పంచ్ శారధ, నాయకులు పాండునాయక్, నర్సింగ్, శ్రీను, లక్ష్మణ్, రాజు, వినోద్, జాన్య, దేవుల, శంకర్, నాగార్జున, శ్రీను, కిషన్, రాజు, సేవ్యా, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



బొడ్రాయికి అభిషేకం చేస్తున్న తండా వాసులు



బోనాలతో ఊరేగింపుగా బొడ్రాయి వద్దకు వెళ్తున్న గిరిజనులు

బీఆర్ఎస్‌కు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యం

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కందుకూరు: బీఆర్ఎస్ పార్టీకి రైతు ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అందుగుల సత్యనారాయణ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 22లక్షల మందికి పైగా రైతులకు రుణమాఫీ చేశామని, మరో 20లక్షల మందికి ఆర్థిక వెసులుబాటు చూసుకుంటూ రుణమాఫీ చేస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలుపుతున్నారన్నారు. రుణమాఫీపై ప్రభుత్వం ఎప్పటికప్పుడూ స్పష్టమైన వివరాలు తెలియజేస్తుందన్నారు. అయినా రైతులను గందరగోళ పరిచి బీఆర్ఎస్ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో 3055 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ధరణితో రైతులను ఇబ్బంది పెట్టి మరిన్నీ సమస్యలను తెచ్చారన్నారు. మరోపక్క కేటీఆర్‌కు అధికారం పోయాక కందుకూరు గుర్తుకొచ్చిందని ఎద్దేవా చేశారు. కందుకూరు మండలంలో ఒక్క డబుల్ బెడ్రూం కూడా కట్టలేదని, ఫార్మా కంపెనీల కోసం రైతుల భూములు కారుచౌకకు కొట్టేసి, ఇప్పుడు తప్పులు మాటలు చెబుతున్నారన్నారు. శివన్నసాగర్ జలాలతో కందుకూరు, మహేశ్వరం మండలాల్లోని చెరువులను నింపుతామని చెప్పారని, కానీ ఏం చేశారని ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేస్తున్న కాంగ్రెస్‌ను చూసి ఓర్వలేక ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సయ్యద్ అజీజ్, ఎగ్గిడి కృష్ణ, సభావత్ గణేశ్‌నాయక్, ఏకుల మహేందర్, ఉందేల బాబురావు, ఎగిరిశెట్టి నర్సింహ పాల్గొన్నారు.